

పెరుమాళ్ బస్తీలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్



నాలుగో వార్డులో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత



ప్రచారం లో భాగంగా అభ్యర్థి లాస్యనందితను పూలమాలతో సత్కరిస్తున్న మహిళలు

# కంటోన్మెంట్‌లో కారు జోరు

- బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు అడుగడుగునా జననీరాజనం
- ఇంటింటికీ తిరిగి ప్రచారం



ప్రచారంలో భాగంగా చిన్నారిని ఎత్తుకుంటున్న అభ్యర్థి లాస్యనందిత



వృద్ధురాలిని ఓటు అడుగుతున్న అభ్యర్థి సోదరి నివేదిత



కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న అభ్యర్థి లాస్యనందిత, మాజీ బోర్డు సభ్యురాలు నళిని

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి, నవంబర్ 17: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ నాలుగో వార్డు లోని గాంధీనగర్ ,ఎల్ఐసీ కాలనీ, ఫిషర్ పురా, కంటోన్మెంట్ క్వార్టర్స్, పికెట్ ప్రాంతాల్లో స్థానిక మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత మాట్లాడుతూ...కంటోన్మెంట్‌లో ప్రతి ఇంటా జై బీఆర్ఎస్ నినాదం వినిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కంటోన్మెంట్‌లో ప్రతి ఇంటికి చేరాయని, లబ్ధిదారులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కంటోన్మెంట్ పరిధిలో నీటి బకాయిలు రద్దు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇంటింటికీ నీళ్లిచ్చిన ఘటన బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న బాటలోనే తను కూడా ప్రజా సేవ చేస్తానని, తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పూటకో పార్టీ, రోజుకో జెండా మార్చే నాయకులను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్, వినోద్, శ్రీకాంత్, గంగారామ్, పనస సంతోష్, మహేశ్, హ్యాపీ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు నర్సింహముదిరాజ్

## ఐదో వార్డులో..

ఐదో వార్డులోని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు తేలుకుంట సతీశ్ గుప్తా, అరుణ్ జ్యోతి ఆధ్వర్యంలో అభ్యర్థి సోదరి నివేదిత బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాకాగూడ బస్తీ, దర్జి బస్తీ, బాలాజీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి సోదరి నివేధిత మాట్లాడుతూ...కంటోన్మెంట్ గడ్డ పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, మెజార్టీయే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు .ఇప్పటికే ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంటోన్మెంట్ లోనెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు ఈ సందర్భంగా నివేధిత ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్‌నాయకులు ఎంఎన్ శ్రీనివాస్ ,దేవేందర్, కిరణ్, పెంటా శ్రీహరి, భాస్కర్ ముదిరాజ్, మురళీ యాదవ్ తదితరు లు పాల్గొన్నారు .



లాస్యనందితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సోదరి నివేదిత, బీఆర్ఎస్ నాయకులు తేలుకుంట సతీశ్ గుప్త



కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న అభ్యర్థి సోదరి నివేదిత, సతీశ్ గుప్త



బాలాజీకాలనీలో అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ప్రచారం చేస్తున్న అభ్యర్థి సోదరి నివేదిత



కాకాగూడలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి సోదరి నివేదిత, బీఆర్ఎస్ నాయకులు సతీశ్ గుప్త



ఈస్ట్ మారేడ్‌పల్లి లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ ఆకుల రూప



తిరుమలగిరి గంగయ్య బస్తీలో లాస్య నందితకు మద్దతుగా ప్రచారం చేపట్టి ఓటు అభ్యర్థిస్తున్న వార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్